ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 121 ఆదివారం 4-05-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 7 | వెల : 5 రూ/..

# ఫ్యూచర్ సిటీలో.. ఈ-సిటీ

- రాష్ట్రంలో మూడో ఎలక్ట్రానిక్స్ ఉత్పాదక క్లస్టర్‌గా నిర్మాణం
- ఇప్పటికే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, రావిర్యాలలో రెండు ఈఎంసీలు
- వేలాది మందికి ఉపాధి.. మరిన్ని స్థాపిస్తాం
- ఐటీ, పరిశ్రమల శాఖ ద
- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి
- 300 కోట్ల మేర తైవాన్ టెలికాం పెట్టుబడులు
- 5జీ నెట్‌వర్క్, నెట్‌వర్కింగ్ పరికరాల తయారీ
- త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ
- మంత్రిని కలిసిన సీఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్, మే 3:** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం.. ఫ్యూచర్ సిటీలో ఎలక్ట్రానిక్ సిటీ(ఈ-సిటీ) ఏర్పాటు కానుంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో టీజీఐఐసీ ఆధ్వర్యంలో ఇప్పటికే 310 ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ ఉత్పాదక క్లస్టర్(ఈఎంసీ) ఉంది. ఇందులో పలు విదేశీ కంపెనీలు పరిశ్రమలను స్థాపించాయి. రావిర్యాలలోనూ 602 ఎకరాల్లో ఈఎంసీ క్లస్టర్‌ను ఏర్పాటు చేయగా.. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీలు ఉత్పాదకతను ప్రారంభించాయి. కొత్తగా రానున్న ఈ-సిటీ మూడో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్ కానుంది. మహేశ్వరంలో ఇప్పటికే ఎల్ఈడీ టీవీల తయారీ కంపెనీ రేడియంట్ అప్లయన్సెస్ ద్వారా ఏటా 45 లక్షల యూనిట్ల ఉత్పత్తి జరుగుతుండగా.. 4 వేల మంది ఉపాధిపొందుతున్నారు. రూ.700 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన ప్రీమియర్ ఏజెన్సీస్ అనే కంపెనీ సౌర విద్యుత్తుకు సంబంధించి ఫలకాలు, ఇతర విడిభాగాలను ఉత్పత్తి చేస్తోంది. రూ.600 కోట్ల పెట్టుబడులతో వచ్చిన ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ కంపెనీ ఏటా 10 వేల ఎలక్ట్రిక్ బస్సులను తయారు చేస్తోంది. బిలిటీ ఎలక్ట్రిక్ సంస్థ ఆటో-రిక్షాలను తయారు చేస్తోంది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి జపాన్, అమెరికా, దక్షిణ కొరియాల్లో పర్యటించిన నేపథ్యంలో.. మరిన్ని ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రాష్ట్రానికి రానున్నాయి. అందుకు అనుగుణంగా ప్రభుత్వం మరిన్ని ఈఎంసీలను అభివృద్ధి చేయనుంది. ఈ-సిటీపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. భారీ ఉద్యోగాలకు అవకాశాలున్న ఎలక్ట్రానిక్స్ రంగాన్ని మరింత ప్రోత్సాహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు "వేర్వేరు ప్రాంతాల్లో మరిన్ని ఈఎంసీలను ఏర్పాటు చేస్తాం. ఈ రంగంలో పెట్టుబడులకు ముందుకువచ్చే ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలను అందజేస్తాం" అని వివరించారు.

### ఆ ఉగ్రవాదుల్ని

# వదిపెట్టం..

### స్పష్టం చేసిన ప్రధాని మోదీ



**జమ్మూకాశ్మీర్ :** జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఉగ్రమూకల కాల్పుల్లో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కోతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ' మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని రెండు దేశాలు నమ్ముతున్నాయి. టెర్రరిస్టులపై .. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాము. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచాము' అని అన్నారు.

## పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి

### ప్రధాని మోదీకిఎంపీ ఆర్. కృష్ణయ్య వినతి పత్రం



**రాంనగర్, మే 3 :** పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్ట సభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య వినతి పత్రం అందజేశారు. జనగణనలో కులగణన చేయడానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు. విద్యానగర్ లోని బీసీ భవన్‌లో ఆయన శనివారం మాట్లాడుతూ.. ఏపీ పర్యటనకు వచ్చిన ప్రధానిని తాను కలిసి బీసీల డిమాండ్లపై వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 56 శాతం బీసీ జనాభా ఉందని వీరందరికి రాజ్యాంగ పరంగా విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో తగిన వాటాను ఇచ్చేలా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. బీసీలందరూ చట్టసభల్లోకి రావాలంటే 50 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరినట్లు చెప్పారు. తమ డిమాండ్ల పట్ల ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించినట్లు ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు. 40 ఏళ్లుగా తాను చేస్తున్న బీసీ పోరాటాన్ని ఆయన మెచ్చుకున్నట్లు చెప్పారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి కేటీఆర్ అండ

### మలేషియాలో ఉన్న తండ్రి తిరుగు ప్రయాణానికి సాయం

**హైదరాబాద్, మే 3:** నిర్మల్ జిల్లాకు చెందిన విద్యార్థినులైన అక్కాచెల్లెళ్లు బాణావత్ మంజుల, అశ్వినీ శుక్రవారం ఆర్మూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఆయన శనివారం ప్రకటనలో తెలిపారు. ఉపాధి కోసం వెళ్లి మలేషియాలో ఉంటున్న ఆ పిల్లల తండ్రి బాణావత్‌రెడ్డిని రాష్ట్రానికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ అధికారులను ఆయన ఆదేశించారు. మలేషియాలోని భారత దౌత్యాధికారులతో సమన్వయం చేసి, ప్రయాణ అనుమతులు, టికెట్లు సహా అన్ని ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కాగా, సీసీఐ పత్తి కొనుగోళ్లలో అక్రమాలపై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నేతలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాగా, దేశవ్యాప్తంగా కుల గణనను శాస్త్రీయ ప్రమాణాలతో నిర్వహిస్తే సామాజిక న్యాయానికి విజయంగా నిలుస్తుందని బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.



# వాయుసేనలో మోగిన భేరి

- 45 లాంచర్లు... 85 విధ్వంసక మిస్సైళ్లు
- టెండర్లు పిలిచిన రక్షణ శాఖ




**న్యూఢిల్లీ, మే 3:** పహల్గాం ఉగ్ర దాడి అనంతర పరిణామాల్లో తమపై ఎప్పుడైనా భారత్ యుద్ధానికి దిగొచ్చునని దాయాది దేశం పాకిస్థాన్ భయపడు తోంది. దానికి తగినట్టే మనదేశ సైనిక నిర్ణయాలు యుద్ధ సన్నద్ధతను సూచిస్తున్నాయి. తాజాగా కొత్త తరం ఆయుధశక్తితో వాయు సేనను బలోపేతం చేసుకునేందుకు భారత్ సిద్ధమైంది. భుజంపై పెట్టుకుని ప్రయోగించడానికి వీలైన 45 లాంచర్లు, 85 మిస్సైళ్లు, 48 నైట్ విజన్ పరికరాల కొనుగోలుకు శనివారం టెండర్లు పిలిచింది. క్షణాల్లో శత్రు లక్ష్యాలను ఛేదించగలిగే విధ్వంసక శక్తి ఈ మిస్సైళ్లకు ఉంది. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా సాయుధశక్తిని బలోపేతం చేసుకునేందుకు ఈ నిర్ణయం తీసకున్నామని సైనికవర్గాలు చెబుతున్నాయి. అయితే, పాక్‌తో తథ్యం అని భావిస్తున్న యుద్ధానికి దీనిని సన్నాహంగా మిలిటరీ నిపుణులు అనుమాని స్తున్నారు. భూతలానికి అతి సమీపంనుంచి, స్వల్ప దూరంనుంచి దాడులు చేసే శత్రు యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లను ఈ కొత్త తరం వాయు రక్షణ వ్యవస్థ ((వీఎసహెచ్‌వోఆర్‌ఏడీఎస్) కనురెప్పపాటులో నేలకూల్చగలదు. భూతలంపై పోరాడే సైన్యానికి రక్షణ కవచంగా ఉంటుంది. "గగనతలదాడుల నుంచి కాపాడే విధ్వంసక, రక్షణ వాయు వ్యవస్థ మనకు కావాలి. ఈ వ్యవస్థ ఇన్‌ఫ్రా రెడ్ హెూమింగ్ (ఐఆర్) టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తుంది. ఫైర్ అండ్ ఫర్గెట్ తరహా మిస్సైల్ వ్యవస్థ ఇది" అని టెండర్ నోటీసులో (ఆసక్తి వ్యక్తీకరణ) రక్షణ శాఖ తెలిపింది. ఈ మిస్సైళ్ల రేంజ్ ఆరువేల మీటర్లకు మించి ఉంటుంది.

### ఉపాధి పని దినాలు తగ్గించడం

# సరికాదు

### రైతు బీమాను నిర్వీర్యం చేయడం దుర్మార్గం: హరీశ్



**హైదరాబాద్, మే 3:** ఉపాధి హామీ పథకం కోసం గత ఏడాదిలో 12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా ఈసారి కేవలం 6.5 కోట్లకే పరిమితం చేయడం సరికాదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని శనివారం ఎక్స్ వేదికగా ఆరోపించారు. కేంద్రం వెంటనే పనిదినాలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా, కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఏ కారణం చేతనైనా రైతు మరణిస్తే.. ఆ కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఫిబ్రవరిలో కట్టాల్సిన రూ.775 కోట్ల ప్రీమియం చెల్లించకపోవడం వల్ల రైతు కుటుంబాలకు శాపంగా మారిందన్నారు.

## కేఎల్‌హెచ్‌లో విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్

### 75 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు

### ఘనంగా ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్

**మొయునాబాద్ రూరల్, మే 3:** మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు సంపూర్ణంగా అవగాహన చేసుకుంటే అత్యుత్తమ ఉద్యోగాలతో పాటు ఎటువంటి ఆందోళన లేకుండా కేరీర్‌ను పూర్తి చేసుకోవచ్చునని జేపీ మోర్గన్ కంపెనీ ఉపాధ్యక్షుడు మారియో డేవిడ్ పేర్కొన్నారు. కేఎల్‌హెచ్ యూనివర్సిటీలో శనివారం రాత్రి ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేట్ కంపెనీలకు చెందిన ప్రతినిధుల చేతుల మీదుగా విద్యార్థులు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మారియో డేవిడ్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని, వాటిపై నిరంతరం పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ ఏడాది జర్మనీ, జపాన్, సింగపూర్, దుబాయ్ వంటి దేశాల్లో విద్యార్థులు అంతర్జాతీయ ప్లేస్‌మెంట్స్ దక్కించుకున్నారని తెలిపారు. మూడో ఏడాదిలోనే జాతీయ, అంతర్జాతీయ కార్పొరేట్ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది 500లకు పైగా కంపెనీలు క్యాంప్‌సకు వచ్చి విద్యార్థులను ఇంటర్వ్యూలు చేశాయని పేర్కొన్నారు. సృజనాత్మక నైపుణ్యం ఉన్న యువతకు కచ్చితంగా ప్రాధాన్యం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం చదువును కొనసాగించే విద్యార్థులకు ఎప్పుడూ ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సారధివర్మ మాట్లాడుతూ.. ఈ ఏడాది రూ.75 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో తమ విద్యార్థులు ప్లేస్‌మెంట్ సాధించడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. రూ.20 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు వార్షిక ప్యాకేజీతో సూపర్ డ్రీమ్, డ్రీమ్ కంపెనీల్లో తమ విద్యార్థులు ప్లేస్‌మెంట్ సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ల రామకృష్ణ, అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు పెంచడం ద్వారా కొనుగోలు వేగంగా జరుగుతోంది


- రైతులకు 500బోనస్ మంచి పథకం - ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్
- కేసముద్రం మండలం అన్నారం గ్రామం కొనుగోలు కేంద్రం లో గన్ని సంచుల ఇబ్బందిని పరిష్కారం చెయ్యాలి - మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్
- మంచినీటి సరఫరా జిల్లాలో చెరువులు కుంటల మరమ్మత్తు చెక్ డ్యాముల నిర్మాణం మొదలైన అంశాలపై శాఖాపరమైన చర్యలు తీసుకొని పరిష్కారం చేస్తాం
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్




**తొలి సమయం హన్మకొండ మే 3:**
హనుమకొండ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రాష్ట్ర పౌర సరఫరా, ఇరిగేషన్ శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)లి లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సిలు, ఎమ్మెల్యేలు, ఎంపి, పౌర సరఫరాలు, ఇరిగేషన్ సంబంధిత ఉన్నత అధికారులతో ధాన్యం కొనుగోళ్లు, సాగునీటి సరఫరా సంబధిత అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సమీక్ష సమావేశం ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, సంబధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు 500 బోనస్ పథకం చాల మంచి కార్యక్రమన్నారు, ధ్యానం కొనుగోళ్లు కేంద్రాలను ఎక్కువగా పెంచడం ద్వారా రైతులకు సులభతరమైన వేగంగా కొనుగుళ్లు జరుగుతూన్నాయని, ధాన్యం సేకరణ రవాణా త్వరగా చేయాలని, రైతులకు డబ్బులు వెంటవెంటనే జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో వర్షాల కారణంగా (60) చెరువులు దెబ్బ తిన్నాయని, చెక్ డ్యామ్ నిర్మాణం మరమత్తులు చేయాలని, సూచించారు.సీతారామ, భక్త రామదాసు, పాలేరు ప్రాజెక్టు లు జిల్లా నుండి వెళ్తున్నాయి వాటి ద్వారా జిల్లాకు ఏదైనా వాటర్ సోర్సు కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుందని మంత్రి గారిని కోరారు.మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం వరదలు భారీ వర్షాలు కురిసిన నేపధ్యంలో అధికంగా నెల్లికుదురు, మహబూబాబాద్ మండలాలు, నష్టం జరిగాయని, ఈ వేసవి కాలంలో చెరువులు, కాల్వలు, కుంటల కు మరమ్మత్తులు చేస్తే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతాయని అన్నారు.కేసముద్రం మండలం అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గన్ని సంచుల కొరత ఉందని వెంటనే పరిష్కరించాలన్నారు.జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీరు సరఫరా చెక్ డ్యామ్ నిర్మాణం, చెరువులుకాల్వలు, మరమత్తులు, సంబధిత అంశాలకు శాఖ పరమైన చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు.

# ఎండ తీవ్రత కు గురికాకుండా జాగ్రతలు పాటిద్దాం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి రాథోడ్



తొలి సమయం మహబూబాబాద్ మే 3 : ఎండ తీవ్రత పెరుగుతోందని ఎండ దెబ్బ కు గురికాకుండా జాగ్రత్త పడదామని జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ అన్నారు రాష్ట్రంలో మరియు జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్న%శీ%దున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు "వడదెబ్బకు" గురయ్యే అవకాశం కలదని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. రవి రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. లక్షణాలు: వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స: వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.ఈ క్రింది జాగ్రత్తలు: వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు, ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును మరియు ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయత్ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# వేసవి, రానున్న వర్షాకాలంలో హెల్త్ అసిస్టెంట్లు సమర్థవంతంగా పనిచేయాలి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి రవి రాథోడ్

**తొలి సమయం మహబూబాబాద్, మే.3**
ప్రస్తుతము ఉన్న వేసవి కాలము , రానున్న వర్షాకాలంలో క్షేత్రస్థాయిలో పనిచేసే హెల్త్ అసిస్టెంట్ మగ కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.శనివారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హెల్త్ అసిస్టెంట్ల సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు సూచనలు సలహాలను ఇవ్వాలని అంతేకాకుండా రానున్న వర్షాకాలంలో కీటక జనత వ్యాధుల నివారణ పట్ల కూడా హెల్త్ అసిస్టెంట్లు నిబద్ధతతో పనిచేసి కీటక జనిత వ్యాధుల ప్రబలకుండా చూడాలని ఆయన అన్నారు.అనంతరం జరిగిన మాతృ మరణాల రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాతృ మరణాలను తగ్గించాలని గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపు నమోదు చేసి వారికి రక్తహీనత పరీక్షలను నిర్వహించి ఐరన్ ఫోలిక్ మాత్రలను ఇవ్వాలని సకాలంలో టీటీ ఇంజక్షన్లను, కనీసం ఒక్కసారి జిల్లా ఆసుపత్రిలోని గైనకాలజిస్టుకు చూపించి సాధారణ ప్రసవం జరిగేలా చూడాలని ముఖ్యంగా హై రిస్క్ ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని సకాలంలో ప్రసవానికి తరలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్. స్రవంతి , గూడూరు సివిల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీరన్న ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు హెల్త్ అసిస్టెంట్లు సభ్యులు అధికారులు గోపి రామకృష్ణ తదితరులు పాల్గొన్నరు



# సుందరిమణుల ఖిలా వరంగల్ సందర్శనకు పక్కడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ మే 3**
వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14వ తేదీన ఖిలా వరంగల్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమష్టిగాపక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం సాయంత్రం ఖిలా వరంగల్ లో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో చేయు ఏర్పాట్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మిస్ వరల్డ్ కంటెస్టెంట్ సందర్శన సందర్భంగా కోటలో ఫ్లిక్ మార్కెట్ సందర్శన,వరంగల్ దరిస్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, సౌండ్ అండ్ లైటింగ్, వరంగల్ చేనేత స్టాల్స్ ఏర్పాటు, తగినంత వెలుతురు, పటిష్ట భద్రత, పారిశుద్ధ్య నిర్వహణ, పార్కింగ్ తదితర ఏర్పాట్ల నిర్వహణకు అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ డీజీఎం నాతన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లా పర్యాటక అధికారి శివాజీ, సహాయ అధికారి సూర్య కిరణ్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా హార్టికల్చర్ అధికారి గైడ్ రవి ఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# పలుగు,పారా పట్టి ఇంకుడుగుంత తవ్విన కలెక్టర్

**తట్ట ఎత్తిన అదనపు కలెక్టర్**

**ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టేందుకే ఇంకుడు గుంతలు : జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 3**



బూర్గంపాడు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పలుగు పారా పట్టి ఇంకుడు గుంత తవ్వారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బూర్గంపాడు మండలం బూర్గంపాడులో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా జల్ స%శీ%చెయ్ జెన్ భాగీ దారి లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు మరియు పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని తవ్వడం ప్రారంభించారు కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థలు కలెక్టర్ విద్యా చందన మరియు అధికారులు తట్టలతో మట్టి ఎత్తిపోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంకుడు గుంతల నిర్మాణానికి వేసవినే మంచి తరుణం అని, ఈ కాలంలో తవ్వకుంటే.. వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకించవచ్చు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పట్టణాలు, గ్రామాల్లో ఇంట్లో ఇంకుడుగుంత తవ్వుకుంటే మంచిది అని అన్నారు.ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టాలంటే ఇంకుడు గుంత తప్పని సరిగా నిర్మించాలి అన్నారు. ఇంకుడు గుంత యొక్క కొలతలు ఒకటి మీటర్ వెడల్పు ఒక మీటర్ పొడవు మరియు ఒక మీటర్ లోతు తో ఒక గుంటను తీసి అందులో అందుబాటులో దొరికే శిథిలాల వ్యర్థాలు మరియు చిన్న చిన్న రాళ్ళను నింపితే సరిపోతుందన్నారు.పాఠశాల ప్రాంగణం అంత పరిశీలించి పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల భవనం ఎక్కడైనా లీకేజీ ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఒక డార్మెటరీ హాలు మరియు రెండు తరగతి గదులు జన్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సిపిఓ సంజీవరావు ను ఆదేశించారు. ఇంకా ఏమైనా పాఠశాలల్లో చేయవలసిన మరమత్తులు, పరిష్కరించాల్సిన సమస్యలను నివేదిక అందించాలని పాఠశాల తరఫున ప్రారంభం నాటికి అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రిన్సిపల్ గీత జ్యోతి నీ కలెక్టర్ అభినందించారు. బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల, మరియు జూనియర్ కాలేజ్, మొరంపల్లి బంజర లోని %్రా.ఎ.జ% సెంటర్, నాగినేని ప్రోలు లోని హై స్కూల్ మరియు అంగన్వాడీ సెంటర్లను కలెక్టర్ స్వయంగా పలుగు, పారా పట్టి ఇంకుడు గుంతను తవ్వి అందరిని ప్రోత్సాహించారు అనంతరం కలక్టర్ నాగినేనిప్రోలు పంచాయతీలోని నర్సరీని పరిశీలించి మరియు లక్ష్మీపురంలోని ఉపాధి హామీ ద్వారా మునగ సాగును కూడా పరిశీలించి చాలా బాగుందని మెచ్చుకున్నారు. సారపాక లోని పాఠశాల పిల్లల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రం ని పరిశీలించి మే నెల చివరి నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని ఆదేశించారు ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా

## సద్వినియోగపరచుకోండి జిల్లా ఉపాధికల్పన శాఖాదికారి కొండపల్లి శ్రీరామ్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 3**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని మండలాల బ్రాంచ్ ల పనిచేయుటకు మొత్తం 30 ఖాళీలకు గాను ఉద్యోగాలు కలిపించేందుకు, ఉపాధి కల్పనా శాఖ ఆద్వర్యంలో ఈ నేల 05/ మే సోమవారం నాడు జాబ్ మేళ, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీస్ ఎంపీడీవో కార్యాలయం ఆపోజిట్ రామాలయం బాబు క్యాంపు కొత్తగూడెం నందు నిర్వహించబడుతుంది. కావున ఈ సదావకాశాన్ని 25 నుండి 33 సంవత్సరముల గల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పనశాఖాదికారి కొండపల్లి శ్రీరామ్ తెలియచేయుచున్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కొత్తగూడెం నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ యూనిటీ నందు డిగ్రీ బి.టెక్ చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం కల్పించడం జరుగుతుంది జీతము 17,500 నుండి 35వేల రూపాయలు వరకు ఉంటుందని తెలియజేసినారు

# రాజధాని ఏసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం తొర్రూరు మే03**
తొర్రూర్ పట్టణంలో హైటెక్ హంగులతో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త సర్వీస్ లను లాంచ్ చేస్తూ వస్తున్న తెలంగాణ ఆర్టీసీ తాజాగా రెండు రాజధాని ఏసి బస్సులను ఆర్టీసీ యాజమాన్యంతో కలిసి,జెండా ఊపి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి . తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ఈ బస్సు తొర్రూర్ వయా తిరుమలగిరి,మోత్కూర్ మీదుగా హైదరాబాద్ పట్టణానికి సర్వీస్ అందించనుంది, ప్రయాణికులతో కలిసి,కొత్త రాజధాని బస్సులో యశస్విని ఝాన్సీ రెడ్డి టికెట్ కొని, ప్రయాణం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు,హైటెక్ హంగులతో రూపొందించిన ప్రైవేట్ బస్సులకు దీటుగా రూపొందించిన ఈ బస్సులను ప్రయాణికులకు సౌకర్యం కోసం సురక్షితమైన వేగవంతమైన ఏసి బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు, ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఆర్టీసీలో వీలైనంత సాంకేతికతను ఉపయోగిస్తున్నామని తెలిపారు, బస్సు సేవలను అందరు వినియోగించుకోవాలని కోరారు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ నాయకులు, ఆర్టీసీ యాజమాన్యం, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు..

# ఎంపీ రవిచంద్ర నివాసంలో మున్నూరు కాపుల సమావేశం

**తొలి సమయం వరంగల్ మే 3**
మున్నూరుకాపు తెలంగాణ రాష్ట్ర సంఘం కార్యవర్గం ఎన్నికలు జూన్ (వచ్చే నెల)లో జరుగుతాయి.ప్రస్తుతం కొనసాగుతున్న కార్యవర్గం కాల పరిమితి ఈ నెల 5వతేదీ (మే)తో పూర్తవుతుండడంతో సంఘం ప్రముఖులు హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శనివారం సమావేశమయ్యారు.సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్ధార్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జూన్ మాసంలో కార్యవర్గం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు.ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సీబీఐ మాజీ డైరెక్టర్ జే.డీ. లక్ష్మీ నారాయణ,ఐఆర్ఏస్ మాజీ అధికారి మంగపతి, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎర్రా నాగేంద్ర బాబులతో కూడిన కమిషన్ ను ఏర్పాటు చేస్తూ, వీరికి సహాయకులుగా సీనియర్ న్యాయవాదులు అనిల్ లవంగాల, ఊసా రఘులను నియమిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ ఎన్నికల నిర్వహణకు మున్నూరుకాపు సంఘం జిల్లా శాఖల అధ్యక్షులు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, మండల శాఖల అధ్యక్షులు, సంఘానికి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సహకరించాల్సిందిగా అపెక్స్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది.ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రముఖులు సుంకరి బాలకిషన్ రావు,వీరమల్ల ప్రకాష్,సీ.విఠల్, మీసాల చంద్రయ్య, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మంగళారపు లక్ష్మణ్,ఆకుల రజిత్,ఊసా రఘు, అనిల్ లవంగాల, డాక్టర్ పీఏల్ఏన్ పటేల్,చందు జనార్ధన్,



మరికల్ పోత సుధీర్ కుమార్,ఆవుల రామారావు,బేతి శ్రీధర్,తూము మనోజ్ తదితరులు హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ చేసిన తీర్మానాలను సంఘం ప్రముఖులు రౌతు కనకయ్య,గాలి అనిల్ కుమార్,తూడి ప్రవీణ్,చల్లా హరిశంకర్ బలపర్చారు. సమావేశంలో "జై మున్నూరుకాపు జైజై మున్నూరు కాపు","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి"అంటూ నినాదాలు చేశారు.

# దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది



**తొలి సమయం వరంగల్ మే 3**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన మంత్రులుహనుమకొండ: దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా సాగునీటిపారుదల, పౌర సరఫరా శాఖలపై సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సితక్కలతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగునీటిపారుదల శాఖ అభివృద్ధి పనుల పురోగతి, పౌర సరఫరాల శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించేందుకు జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ ను కూడా సందర్శించడం జరిగిందన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పంటలను స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండని వరి పంట తెలంగాణలో వానాకాలం, యాసంగిలో పంటలు పండిందన్నారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యం పండింద న్నారు. రబీ, యాసంగి సీజన్లకు సంబంధించి సన్న ధాన్యానికి 500 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ను అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ రెండు సీజన్లలో తెలంగాణలో పండినంత ధాన్యం ఉమ్మడి రాష్ట్రంలో పండలేదన్నారు. 80 నుంచి 84% జనాభా కు సన్న బియ్యంతో భోజనంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదని అన్నారు. అధికారులు వేరిఫైచేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామన్నారు. 3 లక్షల మందికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ఎఫ్సీఐకి ధాన్యం అమ్మే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందన్నారు. ప్రభుత్వం సహాయంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చే విధంగా ఐదు లక్షల ఎకరాలకు వచ్చే విధంగా సాగునీరు నిరంతర అందించేలా ముందుకెళుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పష్టమైన ప్రణాళికతో రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామన్నారు. ఇప్పుటివరకు రెండున్నర లక్షల వరకు ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నామని అన్నారు. దేవాదుల పూర్తి చేసి ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వము కృషి చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క బ్యారేజ్ కు తెలంగాణ రాష్ట్రానికి గోదావరి నది జలాలను 40% పైగా నీటిని కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు చత్తీస్గడ్ ముఖ్యమంత్రితోను చర్చించినట్లు తెలిపారు. ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు సంవత్స రానికి 23 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుం దన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అని, ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసరమైన నిధులను కేటాయించి పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో సాగునీటి పారుదల శాఖను అలోపేతం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సూచించిన విధంగా సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతా మన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు అంశంపై సంబంధిత నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకంగా ఇరిగేషన్ అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను, ఆగివున్న పనులన్నింటిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేసి రైతన్నలకు సస్యశ్యామలంగా నిరందించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గాల్లో ఉన్న సమస్య లను తెలుసుకొని పరిష్కరించేందుకు అధికారులతో సమీకక్షించినట్లు తెలిపారు. వర్షాకాలంలో ఏవిధంగా ధాన్యం పండించారో అదేవిధంగా వేసవిలో కూడా ధాన్యం పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల అందించిన పండించిన ధాన్యాన్ని సన్నధాన్యానికి 500 రూపా యల బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులు ప్రభుత్వం చిత్తశుద్ధి చేస్తుందన్నారు. భద్రకాళి పురాతన చెరువని, 50% పనులు పూర్తి అయ్యాయని అన్నారు. రెండు జిల్లాల కలెక్టర్లు, అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఇది అధికారుల పనితీరు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. జంట నగరాలు అద్భుతమైన ట్యాంకు అని, బ్యాలెన్స్ వర్క్ ను షార్ట్ టెండర్లను పిలిచి పూర్తి చేస్తామన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందు పనులు పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో గిరిజన గ్రామాలు అధికంగా ఉన్న దృష్ట్యా ఆయా గ్రామాల పరిధిలో వాగులు ఉన్నందున చెక్ డ్యామ్ లను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో సాగునీటి కాలువల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా తమ తమ నియోజకవర్గాలలోని సాగునీటి కాలువలు, చెరువులు, వాగులు, సాగునీటికి ఇబ్బందులు, తదితర సమస్యలను మంత్రుల దృష్టికి రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, భూపాలపల్లి, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కె ఆర్ నాగరాజు, సత్యనారాయణ రావు, మురళి నాయక్ మాట్లాడారు. సమస్యలను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటిపారుదల శాఖకు సంబంధించి ఎమ్మెల్యేలు సూచించిన అంశాలపై ఈఎన్సీ అనిల్ కుమార్, అశోక్ కుమార్ వాటి పరిష్కారానికి తీసుకోనున్నట్లు ఉన్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ ప్రావీణ్య, సత్య శారద, అద్వైత్ కుమార్ సింగ్ , దివాకర్ టిఎస్, రిజ్వాన్ భాషా షేక్, రాహుల్ శర్మ,అదనపు కలెక్టర్లు, సాగునీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు

**భద్రకాళి చెరువు పూడికతీతను పరిశీలించిన మంత్రులు.**

రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నగరంలోని భద్రకాళి చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన పూడికతీత పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులను మంత్రులు అడిగి తెలుసుకున్నారు. పూడికతీత పనులను త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను మాత్రులు ఆదేశించారు.

# వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

### కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా



**తొలి సమయం వరంగల్ మే 3**
హనంకొండ వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ర్యాలీలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్స్ నుండి జక్రియా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీలో పాల్గొని హిందూస్తాన్ జిందాబాద్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ చట్టం సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నదని, దేశ లౌకిక స్వభావానికి సవాల్ విసిరే ఇలాంటి చట్టాలను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని డాక్టర్ కావ్య పిలుపునిచ్చారు.

# నియోజకవర్గ సమస్థగత నిర్మాణ, సన్నహక సమావేశం

### పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**తొలి సమయం వరంగల్ మే 3**
20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ పాలనలో పరిష్కరించుకుంటున్నాముమామునూరు ఎయిర్పోర్ట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమైందివరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హంటర్ రోడ్డు %జూ=% గార్డెన్స్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు గారి అధ్యక్షతన నిర్వహించిన సమస్థగత నిర్మాణ, సన్నహక సమావేశంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటావని అన్నారు. దాదాపు 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ పాలనలో పరిష్కరించుకుంటున్నామని ఎంపీ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని తెలిపారు. వరంగల్ జిల్లా ప్రజల ఎన్నో ఏళ్ల కల మామునూరు ఎయిర్పోర్ట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమైందని ఎంపీ డా.కడియం కావ్య తెలియజేసారు. బీఆర్ఎస్ రజతోత్సవాల పేరుతో ప్రజలను మభ్య పెట్టాలని చూసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ కు లేదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీగెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఎంపీ పేర్కొన్నారు.రాహుల్ గాంధీ గారి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక్కో సైనికుల్లా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణ, వరంగల్ జిల్లా అబ్జర్వర్ లు రవిచందర్, అమిర్ అలీ ఖాన్, హనుమకొండ జిల్లా అబ్జర్వర్లు వినయ్ రెడ్డి, అషుఖ్ అహ్మద్, టేస్కబ్ చైర్మన్ మారినేని రవీందర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోవా ఆలయంలో తొక్కిసలాట

ఆరుగురి మృతి, ఐదుగురి పరిస్థితి విషమం



**పనాజీ, మే 3:** ఉత్తర గోవాలోని శిర్గావ్‌లో ఉన్న శ్రీలైరాయ్ ఆలయంలో జాతర సందర్భంగా అపశ్రుతి చోటుచేసుకుంది. శనివారం తెల్లవారుజామున భక్తులు నిప్పుల గుండంలో నడిచే సమయంలో తొక్కిసిలాట చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సహా.. ఆరుగురు మృతిచెందారు. మరో 80 మంది గాయాలపాలయ్యారు. వీరిలో ఐదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని గోవా ఆరోగ్య శాఖ మంత్రి విశ్వజీత్‌రాణె వెల్లడించారు. తీవ్ర గాయాలపాలైన వారిని గోవా వైద్య కళాశాల(జీఎంసీ)లో చేర్పించినట్లు డీజీపీ అలోక్ కుమార్ తెలిపారు. ఏటా మే నెలలో శ్రీలైరాయ్ దేవీ జాతర జరుగుతుంది. ఈ ఉత్సవాలకు గోవాతోపాటు.. మహారాష్ట్ర, కర్ణాటకకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతారు. శుక్రవారం సాయంత్రం జాతర మొదలవ్వగా.. భక్తులు క్రమంగా శిర్గావ్ చేరుకోవడం ప్రారంభించారు. తెల్లవారుజామున 3గంటలకు జరిగే అగ్నిగుండం వేడుక సమయానికి ఆ ప్రాంతంలో 40వేల మంది వరకు భక్తులున్నట్లు పోలీసులు తెలిపారు. “అగ్నిగుండం సమీపంలో ఓ వైపు ఉన్న ఏటవాలుగా ప్రాంతంలో ఎక్కువ మంది నిలబడ్డారు. భక్తులు అగ్నిగుండంలో నడుస్తున్న సమయంలో.. అటువైపు రద్దీ పెరిగింది. ఈ క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనపై ప్రధాని మోదీ ఆరా తీశారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్‌కు ఫోన్ చేశారు. సీఎం సావంత్ ఉదయమే ఘటనాస్థలికి చేరుకున్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు.

## అనుమతిస్తే పాక్‌లో మానవబాంబుగా పేలుతా

మంత్రి జమీర్ అహ్మద్ వ్యాఖ్యలు



**బెంగళూరు, మే 3:** ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా అనుమతిస్తే ఆత్మాహుతి బాంబుగా మారి పాకిస్థాన్‌లో ఉగ్రవాదులను పేల్చేస్తానని కర్ణాటక వక్ఫ్, వసతి శాఖల మంత్రి జమీర్ అహ్మద్ అన్నారు. మీడియా ఎదుట శు క్రవారం ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. ‘మేము భారతీయులం. హిందూస్థానీలం. పాకిస్థాన్‌తోమాకు ఎలాంటి సంబం ధాలూ లేవు. కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే నా ఒంటికి బాంబును కట్టుకుని యుద్ధం కోసం పాకిస్థాన్ వెళ్లేందుకు సిద్ధం’ అని వ్యాఖ్యానిం చారు. ఇమ్రాన్ ఖాన్, పాకిస్థాన్ భారత్‌కు ఎప్పుడూ శత్రువులేనని జమీర్ అహ్మద్ పేర్కొన్నారు. పహల్గాంలో దాడి నీచమైనదంటూ తీవ్రంగా ఖండిం చారు. ఇలాంటి సమయంలో భారతీయులంతా సమైక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## బీఎస్ఎఫ్ అదుపులో పాకిస్థానీ రేంజర్

**న్యూఢిల్లీ, మే 3:** సరిహద్దుల వద్ద విధులు నిర్వహించే పాకిస్థాన్‌కు చెందిన ఓ రేంజర్‌ను బీఎసఎఫ్ అదుపులోకి తీసుకొంది. రాజస్థాన్‌లో అతడిని అదుపులోకి తీసుకున్నట్టు శనివారం అధికార వర్గాలు తెలిపాయి. గత బుధవారం పొరపాటున సరిహద్దు దాటిన బీఎసఎఫ్ కానిస్టేబుల్ పూర్ణం కుమార్ షాను పాకిస్థాన్ సైన్యం అదుపులోకి తీసుకొంది. అతడి సమాచారం ఏదీ ఇంకా వెల్లడి కాలేదు. ఎనిమిది రోజులుగా రెండు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఫలితం లేకపోయింది. దానికి ప్రతీకారంగానే పాక్ జవాన్‌ను బీఎసఎఫ్ అదుపులోకి తీసుకొంది. ఇరు దేశాల సైనికులు పొరపాటున సరిహద్దులు దాటడం సర్వసాధారణం. మిలటరీ అధికారులు చర్చలు జరిపి వారిని విడిచిపెడుతుంటారు. కానీ పహల్గాం దుర్ఘటన కారణంగా పాకిస్థాన్ జాప్యం చేస్తుండడంతో బీఎసఎఫ్ కూడా అదే రీతిలో వ్యవహరించింది.




# జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పెరిగిన ప్రసవాల సంఖ్య

- రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా కలెక్టర్ స్పెషల్ ఫోకస్
- డిసిహెచ్ఎస్, సూపరిండెంట్లు మరియు వైద్య సిబ్బంది సమన్వయంతో మంచి ఫలితాలు
- పెరిగిన నార్మల్ డెలివరీలు, తగ్గిన సిజేరియన్ సెక్షన్లు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 3**

జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులైన భద్రాచలం, చర్ల, అశ్వరావుపేట, మణుగూరు, బూర్గంపాడు, పాల్వంచ మరియు ఇల్లందులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండేది. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు మరియు ప్రజా ప్రతినిధులు వివిధ సందర్భాలలో వైద్యుల కొరత పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించగా, జిల్లా కలెక్టర్ అదనపు ప్రోత్సా హకాలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో కూడిన వేతనాలపై ఆకర్షితులైన వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లను మారుమూల ప్రాంతాలైన వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నియమించడం జరిగింది. స్థానికంగానే ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు మరియు రేడియాలజీ డాక్టర్లు అందుబాటులో ఉండటం, రోగులకు మంచి చికిత్స అందుతుండటంతో ప్రజలు సర్కారు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల సమన్వయం, జిల్లా కలెక్టర్ సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు మరియు 24 గంటలు అందుబాటులో డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది, అందుబాటులో ల్యాబ్ టెస్టులు, గర్భిణీ స్త్రీలకు చేసే ఎఎన్సి మరియు టిఫ్ఫా స్కాన్లు, అందుబాటులో ప్రసవానికి సంబంధించిన మందులు ప్రసూతి వార్డుల్లో ఏసీలు మరియు కూలర్లు ఏర్పాటు చేయడం అన్నీ కలగలిపి ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. మచ్చుకకు మణుగూరు ఆసుపత్రిలో ఫిబ్రవరి నెలలో కేవలం 8 డెలివరీలు కాగా, ఏప్రిల్ నెలలో 58 డెలివరీలు అవడం విశేషం. జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో 300 ఉన్న ప్రసవాల సంఖ్య ఏప్రిల్ నెలలో 400 కు చేరింది. భవిష్యత్తులో కూడా పెరిగే అవకాశం ఉంది. విశేషమేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో కోత లేకుండా





సుఖప్రసవాల సంఖ్య అధికంగా ఉంది. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే సిజేరియన్ సెక్షన్ సంఖ్య ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా తక్కువగా ఉంది. సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో ఒక కాన్పుకు సుమారు 30 నుండి 40 వేలు ఖర్చు అవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో అంకితభావంతో పని చేస్తున్న వైద్య సిబ్బంది, వసతులు మరియు సౌకర్యాలు పెరగడంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఆకర్షితులవుతున్నారు. తద్వారా పేద ప్రజలు తమ కాన్పుకి సంబంధించిన స్కానింగ్, రక్త పరీక్షలు, ఆపరేషన్, తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న మెరుగైన సేవల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.

### చిన్న గూడూరులో డబుల్ బెడ్ రూమ్స్ ఇప్పిస్తామంటూ,

# “జర్నలిస్టులు బారీ వసూల్”

- ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ను బదనామ్ చేస్తే తాటా తీస్తాం
- డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన అవినీతి పై పూర్తి గా న్యాయవిచరణ జరపాలి
- మండలం పార్టీ అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు - కాంగ్రెస్ మండలం వర్కింగ్ ప్రసిడెంట్ సుధగాని నగేష్

**తొలి సమయం వరంగల్ మే 3:**

చిన్నగూడూరు మండల కేంద్రంలో దాశరధి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ఇండ్ల విషయం పై విలేకరుల సమావేశం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్యం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని నాగేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయం లో చిన్నగూడూరు మండలనికి చెందిన కొంతమంది జర్నలిస్టు ముసుగులో నిరుపేదల నుండి భారీగా వసూలు చేసారని సుమారు 20 లక్షల రూపాయలు వసూలు చేసారని అన్నారు చిన్న గూడూరు దశరధి నడయాడిన నేలలో ఇలాంటి నీచులు పుట్టారని ప్రజలు చర్చించుకోవడం ఊరు దురదృష్టం అన్నారు.జిల్లా లోనే చిన్న గూడూరు జర్నలిస్టుల వసూల్ పెద్ద హాట్ టాపిక్ గా మారింది అన్నారు గొప్ప చారిత్రక నేపథ్యం




కలిగిన చిన్న గూడూరు కే ఈ సంఘటన అవమానం అన్నారు. డబుల్ బెడ్ రూమ్స్ ఇప్పిస్తామని జర్నలిస్టులు డబ్బులు వసూల్ చేస్తున్న సమయం వీడియోలు ఉన్నాయని బాధితులు వీడియోలు ధైర్యంగా బయట పెడితే కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు. ఆ విషయం పూర్తిగా న్యాయ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేసారు,పార్టీ పేరు చెప్పి భారీగా డబ్బులు వసూలు చేసి కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేని బదనాం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆవుల బిక్షపతి, గంగరబోయిన శ్రీనివాస్, గాడిపల్లి, అనిల్ కొత్త శేఖర్, జహంగీర్ ఫాష, దాసరి శ్రీనివాస్, కంచనపల్లి వెంకన్న, గంగాధర్ ఉప్పలయ్య, రఫీ, గుండ్ల నిరంజన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నావికాదళం యుద్ధానికి సిద్ధం

### అరేబియా సముద్రంలో లైవ్ ఫైరింగ్ డ్రిల్

**న్యూఢిల్లీ, మే 3:**

పహల్గాం ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో... యుద్ధ సన్నద్ధతను పరిశీలించేందుకు భారత నావికాదళం అరేబియా సముద్రంలో విన్యాసాలు చేపట్టింది. సాధారణ డ్రిల్ తరహాలో కాకుండా.. యుద్ధంలో ఉన్నట్టుగానే లక్ష్యాలపై అసలైన ఆయుధాలను ప్రయోగించి, ప్రత్యక్షంగా (లైవ్ ఫైరింగ్ డ్రిల్) పరిశీలించనుంది. ఆయుధాల సామర్థ్యం, కచ్చితత్వాన్ని పరీక్షించడంతోపాటు దాడి సమయంలో వ్యవహరించాల్సిన తీరు, వ్యూహాల రూపకల్పనకు ఈ డ్రిల్ తోడ్పడుతుందని రక్షణశాఖ వర్గాలు చెబుతున్నాయి. శనివారమే ప్రారంభమైన ఈ లైవ్ డ్రిల్ బుధవారం (7వ తేదీ) వరకు కొనసాగనుంది. అరేబియా సముద్రంలో నేవీ విన్యాసాల నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వం ఆ ప్రాంతం మీదుగా ప్రయాణించే వాణిజ్య నౌకలకు నావిగేషన్ హెచ్చరికలను జారీ చేసింది. మరోవైపు.. నావికాదళం ప్రధానాధికారి అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి శనివారం నేవీ లైవ్ డ్రిల్ ప్రారంభం కావడానికి ముందే ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సుమారు గంట పాటు జరిగిన ఈ సమావేశంలో నావికాదళం సన్నద్ధత, అరేబియా సముద్రంలో లైవ్ డ్రిల్‌కు సంబంధించిన అంశాలను ప్రధానికి వివరించినట్టు తెలిసింది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101